క్లుప్తంగా

18న వాసవీమాత జయంతి

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరిదేవి ఆలయంలో ఈ నెల 18న శ్రీ వాసవీ మాత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆర్యవైశ్య సభ అధ్యక్షుడు బుశెట్టి రాంమోహన్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 6 గంటలకు మహాప్రాకారోత్సవం, అమ్మవారికి విశేష అభిషేకాలు, అర్చనలతో పాటు ప్రత్యేక అలంకరణ ఉంటుందన్నారు. సాయంత్రం 7 గంటలకు 102 మంది ఆర్యవైశ్య సుహాసినులతో లక్షకుంకుమార్చన జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

కట్టా సేవలు మరువలేనివి



కట్టా నరసింహులు చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న సాహితీ మిత్రులు

మైదుకూరు : జిల్లాకు రచయిత, చరిత్రకారుడు కట్టా నరసింహులు చేసిన చారిత్రక పరమైన సేవలను జిల్లా వాసులు మరిచిపోలేరని రాష్ట్ర అధికార భాషా సంఘం సభ్యుడు డాక్టర్ తవ్వా వెంకటయ్య అన్నారు. మైదుకూరులో బుధవారం సాహితీ మిత్రులు నిర్వహించిన కట్టా నరసింహులు వర్ధంతి సభలో ఆయన పాల్గొన్నారు. జిల్లా చరిత్రను కట్టా నరసింహులు ప్రాచుర్యంలోకి తెచ్చారని పేర్కొన్నారు. కార్యక్రమంలో నిర్వాహకుడు బొమ్మిశెట్టి రమేష్, డీవీ సుబ్బానాయుడు, పాలిమేర ఓబయ్య, శేషగిరి, ఏవీ రమణయ్య, విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఐటీఐ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ఎర్రగుంట్ల : పట్టణంలో ఉన్న ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో చేరడానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను చేసుకోవడనికి జూన్ 10వ తేదీన చివరి గడువు అని ఆ కళాశాల ప్రిన్సిపాల్ కె.ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి పాస్ అయిన విద్యార్థులు రెండు సంవత్సరాల కోర్సుకు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. ఎలక్ట్రిషిన్, ఫిట్టర్, సివిల్, మెకానికల్, డిజిల్, కంప్యూటర్ అపరేటింగ్, కోర్సులు ఉన్నాయన్నారు. ఐటీఐ కళాశాలలోని ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ కౌంటర్‌ను ఏర్పాటు చేశామన్నారు. పది మార్కుల జాబిత, టీసీ, స్టడీ, కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు ఫొటో, విద్యార్థిని, విద్యార్థులు ఫోన్ నంబరు ఈమెయిల్ ఐడీలను దరఖాస్తులలో పొందపరచాలన్నారు. వివరాలకు 9704111807, 991296371 నంబర్లకు సంప్రదించవలెనన్నారు.

కల్యాణ వైభోగమే..



కల్యాణోత్సవంలో గంగారాజరాజేశ్వరి సమేత అగస్త్యేశ్వరస్వామి



పాల్గొన్న భక్తులు

ప్రొద్దుటూరులోని అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో స్వామివారి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. రెండవ రోజైన బుధవారం అగస్త్యేశ్వరస్వామికి, రాజరాజేశ్వరి అమ్మవారికి వేకువజామున విశేష అభిషేకాలు, అర్చనలు చేసి ప్రత్యేకంగా పూలతో అలంకరించారు. లోకకల్యాణార్థం గణపతి, నవగ్రహ, రుద్ర, శాంతిహోమాలు, జపపారాయణలు వేదపండితుల ఆధ్వర్యంలో జరిగాయి. గంగారాజరాజేశ్వరి సమేత అగస్త్యేశ్వరస్వామి ఉత్సవ మూర్తులను సుందరంగా అలంకరించి కాలక్షేప మండపంలోని కల్యాణ వేదికపై ఆశీనులను చేశారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ముత్యాల తలంబ్రాలతో కల్యాణోత్సవాన్ని వైభవోపేతంగా జరిపారు. కళ్యాణోత్సవం అనంతరం భక్తులకు తీర్థప్రసాద వినియోగం జరిగింది. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి, దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్, ఈఓ శంకర్ బాలాజీ, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

– ప్రొద్దుటూరు కల్చరల్

వైభవంగా గ్రామోత్సవం



మైదుకూరులో బ్రహ్మంగారి గ్రామోత్సవం

మైదుకూరు పట్టణంలో కాలజ్ఞాని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన ఉత్సవాల్లో భాగంగా వీరబ్రహ్మం గోవిందమాంబల ఉత్సవ మూర్తులను అలంకరించి గ్రామోత్సవాన్ని నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు బ్రహ్మంగారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. గ్రామోత్సవంలో నిర్వహించిన కోలాట ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. – మైదుకూరు

పెద్దమ్మ తల్లీ.. కరుణించవమ్మా..

ఎర్రగుంట్ల : మండల పరిధిలోని పోట్లదుర్తి గ్రామంలో పెద్దమ్మ, చిన్నమ్మ అమ్మవారి జాతర ఈనెల 18,19వ తేదీలలో వైభవంగా నిర్వహించనున్నారు. అందుకు గ్రామ పెద్దలు అన్ని ఏర్పాట్లు చేశారు. బుధవారం 1000 మంది మహిళలు చల్ల ముద్దలను అమ్మవార్లకు సమర్పించారు. సల్లముద్దలను బోనంతో ఊరేగింపుగా వచ్చి పెద్దమ్మ, చిన్నమ్మ అమ్మవార్లకు సమర్పించారు. గ్రామంలోని వీధివీధిన విద్యుత్ దీపాలంకరణ చేశారు. ఈనెల 18వ తేదీన పెద్దమ్మ, చిన్నమ్మ అమ్మవార్ల కథ, ఉరేగింపు ఉంటుంది. 19వ తేదీన పెద్దమ్మ తల్లి జాతర మహోత్సవం ఘనంగా నిర్వహించనున్నారు.



పెద్దమ్మ తల్లికి చల్ల ముద్దలను ఊరేగింపుగా తీసుకెళుతున్న మహిళలు

వెల్లాల ఆలయాలకు రూ.13 లక్షల ఆదాయం

రాజుపాళెం : రాజుపాళెం మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వెల్లాలలోని శ్రీచెన్నకేశవ, సంజీవరాయ, భీమలింగేశ్వర స్వాముల ఆలయాలకు సంబంధించి తలనీలాల వేలంపాట ద్వారా రూ.13.08 లక్షల ఆదాయం వచ్చినట్లు దేవస్థానాల చైర్మన్ బుక్కసముద్రం జగదీశ్వర రెడ్డి, ఆలయ ఈఓ బీవీ నరసయ్య తెలిపారు. వెల్లాలలోని సంజీవరాయ కల్యాణ మండపంలో బుధవారం తలనీలాల వేలంపాటను చైర్మన్, ఈఓ, పర్యవేక్షణాధికారి ఆర్‌ఆర్ నరసింహ సింగ్ అధ్యక్షతన వేలంపాటను నిర్వహించారు. ఈ వేలం రెండు సార్లు వాయిదా పడిన తర్వాత మూడోసారి ప్రొద్దుటూరులోని రామేశ్వరానికి చెందిన మునిశేఖర్ అత్యధికంగా పాటపాడి దక్కించుకున్నాడు. పాటదారుడు ఏడాది పాటు ఈ ఆలయంలో తలనీలాలను పోగు చేసుకోవచ్చునని వారు చెప్పారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రామమోహన్, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.



వెల్లాలలో తలనీలాల వేలంపాటలో చైర్మన్, ఆలయ అధికారులు

మైదుకూరు మండలంలో 86.3 శాతం పోలింగ్

మైదుకూరు : మైదుకూరు మండలంలో పట్టణ ఓటర్లు ఎక్కువగా ఉన్నారు. మండలంలో మొత్తం 79 పోలింగ్ కేంద్రాలు ఉండగా అందులో మైదుకూరు మున్సిపాలిటీలో 42 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. మైదుకూరు మండలంలో 64,323 మంది ఓటర్లు ఉండగా, ఈ ఎన్నికల్లో 54,621 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలో పోలింగ్ శాతం 86.3గా నమోదైంది. మున్సిపాలిటీలో 42 పోలింగ్ కేంద్రాల్లో 37,039 మంది ఓటర్లు ఉండగా 30,294 మంది ఓటు వేశారు. రూరల్ మండలంలో 37 పోలింగ్ కేంద్రాల్లో 27,284 మంది ఓటర్లు ఉన్నారు. ఈ ఎన్నికల్లో 24,323 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు.

మహిళలే అధికం..

మైదుకూరు మున్సిపాలిటీ, రూరల్ మండలంలో ఓటు హక్కును వినియోగించుకున్న వారిలో మహిళలే అధికంగా ఉన్నారు. మైదుకూరు మున్సిపాలిటీలో 19,038 మంది మహిళా ఓటర్లు ఉండగా 15,783 మంది ఓటు వేశారు. రూరల్ మండలంలో 13,679 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. వీరిలో 12,183 మంది ఓటు వేశారు. మండలం మొత్తం మీద 27,966 మంది మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకోగా, పురుషులు 26,655 మందే ఓటు వేశారు.

90 శాతానికిపైగా పోలింగ్

మైదుకూరు మున్సిపాలిటీలో 42 పోలింగ్ కేంద్రాలకు గాను 13 పోలింగ్ కేంద్రాల్లో 90 శాతానికిపైగా ఓట్లు నమోదయ్యాయి. ఈ 13 పోలింగ్ కేంద్రాలు మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాల్లో ఉన్నవే. మైదుకూరు పట్టణంలో ఒక్క పోలింగ్ కేంద్రంలో కూడా 90 శాతం పోలింగ్ నమోదు కాకపోవడం గమనార్హం. రూరల్ మండలంలో 19 పోలింగ్ కేంద్రాల్లో 90 శాతానికి పైగా ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు.



మైదుకూరులో ఓటు వేసేందుకు క్యూలో ఉన్న ఓటర్లు (ఫైల్)

బద్వేలు నియోజకవర్గంలో 78.74 శాతం పోలింగ్

బద్వేలు అర్బన్ : నియోజకవర్గంలో సోమవారం ముగిసిన ఎన్నికల్లో 78.74 శాతం ఓటింగ్ నమోదైంది. నియోజకవర్గంలోని 7 మండలాల్లో 272 బూత్‌లలో 2,19,290 మంది ఓటర్లు ఉండగా వారిలో 1,09,163 మంది పురుషులు, 1,10,122 మంది స్త్రీలు, ఇతరులు 5 మంది ఉన్నారు. మొత్తం 1,72,660 మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోగా వారిలో 84,491 మంది పురుషులు, 88,167 మంది స్త్రీలు, ఇతరులు ఇద్దరు ఉన్నారు. ఆయా మండలాల వారీగా చూస్తే అత్యధికంగా బి.కోడూరులో 84.77 శాతం పోలింగ్ నమోదైంది. అలాగే బద్వేలులో 80.74 శాతం, పోరుమామిళ్లలో 75.81 శాతం, గోపవరంలో 73.27 శాతం, కాశినాయనలో 83.93 శాతం, కలసపాడులో 82.74 శాతం, అట్లూరులో 78.41 శాతం ప్రకారం పోలింగ్ నమోదైంది. 2019 ఎన్నికల్లో 2,04,618 మంది ఓటర్లు ఉండగా 1,58,864 మంది ఓటర్లు ఓటుహక్కును వినియోగించుకుని 77.64 శాతం పోలింగ్ నమోదైంది. గతంలో కంటే 14,672 మంది ఓటర్లు పెరగగా 78.74 శాతం పోలింగ్ జరిగి 1.10 శాతం ఓటింగ్ పెరిగింది.

మండలం	మొత్తం ఓట్లు	పోలైన ఓట్లు	శాతం
బద్వేలు	42374	34214	80.74
పోరుమామిళ్ల	48138	36495	75.81
గోపవరం	46160	33824	73.27
కలసపాడు	25493	21092	82.74
కాశినాయన	22595	18964	83.93
బి.కోడూరు	15631	13251	84.77
అట్లూరు	18899	14820	78.41
మొత్తం	219290	172660	78.74

కాశినాయనలో 84 శాతం పోలింగ్

కాశినాయన : మండలంలో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 84 శాతం పోలింగ్ నమోదైంది. మండలంలో 22,595 ఓట్లు ఉన్నాయి. బూత్‌ల వారీగా పోలైన ఓట్ల వివరాలు ఇలా ఉన్నాయి.

పీఎస్ నెం.	గ్రామం పేరు	మొత్తం ఓట్లు	పోలైన ఓట్లు
1	బాలాయపల్లె	1085	952
2	గొంటువారిపల్లె	1050	810
3	ఉప్పలూరు	1096	916
4	నరసాపురం	724	577
5	నరసాపురం	790	626
6	మిద్దెల	1076	890
7	గంగనపల్లె	856	719
8	నరసాపురం	612	505
9	రంపాడు	416	328
10	వరికుంట్ల	699	570
11	వరికుంట్ల	766	639
12	ఆకులనారాయణపల్లె	857	721
13	నాయునిపల్లె	631	557
14	ఆనంవారిపల్లె	785	685
15	ఆనంవారిపల్లె	559	506
16	చెన్నవరం	1223	1018
17	రెడ్డికొట్టాల	1159	983
18	కొండ్రాజుపల్లె	738	631
19	కొండ్రాజుపల్లె	608	561
20	సావిశెట్టిపల్లె	1209	970
21	ఇటుగుల్లపాడు	1280	1089
22	అమగంపల్లె	1020	876
23	అంబవరం	590	522
24	వద్దమాను	1198	992
25	వంకమర్రి	816	725
26	పిట్టిగుంట	541	420
27	ఓబుళాపురం	211	184
మొత్తం		22595	18964

గోపవరం మండలంలో 84.24 శాతం పోలింగ్ నమోదు

గోపవరం : సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి మండలంలో 84.24 శాతం పోలింగ్ నమోదైంది. మొత్తం 14,324 మంది ఓటర్లు ఉండగా 12,067 మంది ఓటుహక్కు వినియోగించుకున్నారు. గ్రామ పంచాయతీల వారీగా పోలింగ్ వివరాలు ఇలా ఉన్నాయి.

పీఎస్ నెం.	పంచాయతీ	మొత్తం ఓట్లు	పోలైన ఓట్లు	శాతం
1	కాలువపల్లె	2071	1640	79.10
2	గోపవరం	3410	2833	83.07
3	బేతాయపల్లె	1837	1498	81.54
4	రాచాయపేట	2406	1872	77.80
5	టీ.సండ్రపల్లె	1889	1411	74.69
6	ఎస్.రామాపురం	1343	1013	75.42
7	బ్రాహ్మణపల్లె	2329	1720	73.85
మొత్తం		14324	12067	84.24

చాపాడు మండలంలో పోలింగ్ వివరాలు ఇలా ..

చాపాడు : సార్వత్రిక ఎన్నికలలో భాగంగా సోమవారం పోలింగ్ జరిగింది. చాపాడు మండలంలో పోలింగ్ నమోదు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలో 32,441 మంది ఓటరర్లు ఉండగా వీరిలో పురుషులు 15,910, మహిళలు 16,531 మంది ఉన్నారు. వీరిలో సోమవారం జరిగిన ఎన్నికలలో 28,682 మంది ఓటు హక్కు వినియోగించుకోగా వీరిలో 14,014 మంది పురుషులు ఉండగా, 14,668 మంది మహిళలు ఉన్నారు. మండల వ్యాప్తంగా 88.5శాతం ఓటింగ్ నమోదైనట్లు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి చంద్రమోహన్ తెలిపారు.

పీఎస్ నెం.	గ్రామం పేరు	పోలైన ఓట్లు	పురుషులు	మహిళలు	శాతం
135	సిద్దారెడ్డిపల్లె	794	389	405	89.9
136	అన్నవరం	868	429	439	91.2
137	అన్నవరం	418	208	210	88.0
138	టీఓపల్లె	903	455	448	85.3
139	మడూరు	897	419	478	89.2
140	చిన్నవరదాయపల్లె	645	320	325	93.9
141	తిప్పిరెడ్డిపల్లె	703	359	344	86.9
142	నక్కలదిన్నె	977	478	499	86.9
143	అనంతపురం	769	409	360	89.5
144	కుచ్చుపాప	476	236	240	91.7
145	రాజువారిపేట	637	331	306	90.1
146	అయ్యవారిపల్లె	885	416	469	86.9
147	చాపాడు	684	304	380	86.0
148	చాపాడు	544	262	282	88.5
149	సీతారామాపురం	749	375	374	89.2
150	పల్లవోలు	792	392	400	88.4
151	పల్లవోలు	615	309	306	90.4
152	ఖాదర్‌పల్లె	563	229	334	75.8
153	ఖాదర్‌పల్లె	572	257	315	80.3
154	నాగులపల్లె	705	345	360	89.6
155	చియ్యపాడు	1034	450	584	88.2
156	చియ్యపాడు	841	419	422	86.3
157	గుంతచీపాడు	857	428	429	91.5
158	సోమాపురం	710	341	369	84.8
159	మొర్రాయిపల్లె	856	412	444	92.5
160	నెర్రవాడ	462	234	228	94.3
161	బద్రిపల్లె	975	503	472	91.4
162	విశ్వనాథపురం	734	345	389	89.2
163	అల్లాడుపల్లె	709	347	362	87.7
164	అల్లాడుపల్లె	753	365	388	91.6
165	లక్ష్మీపేట	786	370	416	92.4
166	కేతవరం	855	431	424	91.9
167	చిన్నగురువలూరు	529	265	264	79.3
168	చిన్నగురువలూరు	372	180	192	89.6
169	పెద్దగురువలూరు	834	431	403	86.5
170	ఓబుళరెడ్డిపేట	468	235	233	93.0
171	వెదురూరు	1039	509	530	86.9
172	వి.రాజుపాళెం	1195	595	600	89.2
173	నరహరిపురం	477	232	245	86.1
మొత్తం		28,682	14,014	14,668	88.5

కలసపాడు మండలంలో 82.73 శాతం పోలింగ్

కలసపాడు : సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 82.73 శాతం పోలింగ్ నమోదైంది. అత్యధిక పోలింగ్ గంగాయపల్లె 90.98 శాతం, అత్యల్పంగా లింగారెడ్డిపల్లె 75.56 శాతం పోలింగ్ నమోదైంది.

బూత్ నెం.	గ్రామం పేరు	మొత్తం ఓట్లు	పోలైన ఓట్లు	నమోదైన శాతం
1	రెడ్డిపల్లె	582	524	90.08
2	గంగాయపల్లె	244	222	90.98
3	గోపవరంపల్లె	601	486	80.86
4	చెన్నుపల్లె	747	606	81.12
5	ఇ. రామాపురం (5)	708	585	82.62
6	ఇ. రామాపురం (6)	760	605	79.60
7	ఇ. రామాపురం (7)	970	830	85.56
8	ఇ.తంబళ్ళపల్లె	774	650	83.97
9	ఇ.తంబళ్ళపల్లె	644	498	77.32
10	డి.తంబళ్ళపల్లె	333	287	86.18
11	సింగరాయపల్లె	547	475	86.83
12	రాజుపాలెం	1014	863	85.10
13	బ్రాహ్మణపల్లె	689	611	88.67
14	కరణంవారిపల్లె	1074	913	85.00
15	ముద్దిరెడ్డిపల్లె	634	538	84.85
16	మహానందిపల్లె	860	695	80.81
17	సిద్దమూర్తిపల్లె	387	346	89.40
18	కలసపాడు	1136	872	76.76
19	కలసపాడు	1064	817	76.78
20	కలసపాడు	636	495	72.83
21	కలసపాడు	863	678	72.56
22	పుల్లారెడ్డిపల్లె	901	810	89.90
23	పాత రామాపురం	275	238	86.54
24	ముసల్‌రెడ్డిపల్లె	300	239	79.66
25	తెల్లపాడు	701	595	84.87
26	దూలంవారిపల్లె	832	747	89.78
27	కొండపేట	581	505	86.91
28	శంఖవరం	715	574	80.27
29	శంఖవరం	587	472	80.40
30	పిడుగుపల్లె	540	445	82.40
31	ముద్దంవారిపల్లె	544	473	86.94
32	చింతలపల్లె	913	766	83.89
33	చింతలపల్లె	573	457	79.75
34	కట్టకిందపల్లె	448	386	86.16
35	లింగారెడ్డిపల్లె	1101	832	75.56
36	పెండ్లిమర్రి	1215	957	78.76
మొత్తం		25493	21092	82.73